ChimataMusic.com

# అబ్బ నీ తియ్యనీ దెబ్బ...

**చిత్రం: జగదేక వీరుడు అతిలోక సుందరి (1990)**

**గీత రచయిత : వేటూరి**

**సంగీతం : ఇళయరాజా**

**పాడినవారు: S P బాలు, చిత్ర**

---

**పల్లవి:**

ఆమె: అబ్బ నీ తియ్యనీ దెబ్బ.. ఎంత కమ్మగా ఉందిరోయబ్బ..

అతడు: అమ్మనీ నున్ననీ బుగ్గ.. ఎంత లేతగా ఉన్నదే మొగ్గ..

ఆమె: అబ్బ నీ తియ్యనీ దెబ్బ.. ఎంత కమ్మగా ఉందిరోయబ్బ..

అతడు: వయ్యారాల వెల్లువ.. వాటేస్తుంటే వారెవా..

ఆమె: పురుషుల్లోన పుంగవ.. పులకింతొస్తే ఆగవా??

ఆమె: అబ్బ నీ తియ్యనీ దెబ్బ.. ఎంత కమ్మగా ఉందిరోయబ్బ..

అతడు: అమ్మనీ నున్ననీ బుగ్గ.. ఎంత లేతగా ఉన్నదే మొగ్గ!!

**చరణం 1:**

అతడు: చిటపట నడుముల ఊపులో.. ఒక ఇరుసున వరసలు కలవగా..

ఆమె: ముసిరిన కసి కసి వయసులో.. ఒక ఎద నస పదనిస కలవుగా..

అతడు: కాదంటూనే కలబడు.. అది లేదంటూనే ముడిపడు..

ఆమె: ఏమంటున్నా మదనుడు.. తెగ ప్రేమించాక వదలడు..
అతడు: చూస్తా, సొగసు కోస్తా, వయసు నిలుబడు కౌగిట!!

ఆమె: అబ్బ నీ తియ్యనీ దెబ్బ.. ఎంత కమ్మగా ఉందిరోయబ్బ..
అతడు: అమ్మనీ నున్ననీ బుగ్గ.. ఎంత లేతగా ఉన్నదే మొగ్గ..
ఆమె: పురుషుల్లోన పుంగవ.. పులకింతొస్తే ఆగవా??
అతడు: వయ్యారాల వెల్లువ.. వాటేస్తుంటే వారెవా..

ఆమె: అబ్బ నీ తియ్యనీ దెబ్బ.. ఎంత కమ్మగా ఉందిరోయబ్బ..
అతడు: అమ్మనీ నున్ననీ బుగ్గ.. ఎంత లేతగా ఉన్నదే మొగ్గ!!

## చరణం 2:

ఆమె: అడగక అడిగినదేమిటో.. లిపి చిలిపిగ ముదిరిన కవితగా..
అతడు: అది విని అదిమిన సోకులో.. పురి విడిచిన నెమలికి సవతిగా..

ఆమె: నిన్నే నావి పెదవులూ.. అవి నేడైనాయి మధువులూ..
అతడు: రెండున్నాయి తనువులూ.. అవి రేపవ్వాలి మనువులూ..
ఆమె: వస్తా, వలచి వస్తా, మనకు ముదిరెను ముచ్చట!!

ఆమె: అబ్బ నీ తియ్యనీ దెబ్బ.. ఎంత కమ్మగా ఉందిరోయబ్బ..
అతడు: అమ్మనీ నున్ననీ బుగ్గ.. ఎంత లేతగా ఉన్నదే మొగ్గ..
ఆమె: పురుషుల్లోన పుంగవ.. పులకింతొస్తే ఆగవా??
అతడు: వయ్యారాల వెల్లువ.. వాటేస్తుంటే వారెవా..

ఆమె: అబ్బ నీ తియ్యనీ దెబ్బ.. ఎంత కమ్మగా ఉందిరోయబ్బ..
అతడు: అమ్మనీ నున్ననీ బుగ్గ.. ఎంత లేతగా ఉన్నదే మొగ్గ!!